తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
బుధవారం
03 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# బీసీలకు ద్రోహం చేస్తున్న మోడీ

○ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు



వార్తా మెయిన్ పేజీలో



## కొండగట్టు ఈవోకు బిజెపి నాయకుల వినతిపత్రం

**మల్యాల జూన్ 1 (జనంసాక్షి)**

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై చర్యలు తీసుకోవాలని భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మంగళవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో ఆలయ ఈవో అంజనా రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని, సెక్యూరిటీ సిబ్బంది అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని,వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాన్ని ప్రతి రోజూ అందుబాటులో ఉంచాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతా మని హెచ్చరించారు. కార్యక్రమం లో నాయకులు వెంకటస్వామి, రాజశేఖర్, రాములు,రవి,కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోనే వేగవంతంగా కొనసాగిన

## కొనుగోలు కేంద్రం సుల్తానాబాద్

○ రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు
○ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్



**సుల్తానాబాద్,జూన్ 02(జనంసాక్షి) :**

జిల్లాలోనే వేగవంతంగా సాగిన కొనుగోలు కేంద్రంగా సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ముందున్నదని సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీగిరి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం శ్రీగిరి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, ఆధ్వర్యంలో యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, సుల్తానాబాద్ ఆధ్వర్యంలో యాసంగి సీజన్‌లో మొత్తం 10 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,గతంలో ఎన్నడూ లేని విధంగా ప్యాక్స్ ద్వారా అత్యధికంగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించి,పెద్దపల్లి జిల్లాలోనే అత్యంత వేగంగా కొనుగోలు కేంద్రాలను పూర్తి చేయడం జరిగిందన్నారు.

– పూసాల సెంటర్లో 25,008 క్వింటాళ్లు – శాస్త్రినగర్ సెంటర్ లో,10,433.20 క్వింటాళ్లు
– కాట్నాపల్లి సెంటర్ లో,20,870.80 క్వింటాళ్లు – గట్టెపల్లి సెంటర్లో 11,893.60 క్వింటాళ్లు
– కాదంబాపూర్ సెంటర్ లో,29,266 క్వింటాళ్లు – నీరుకుల్ల సెంటర్ లో, 9,507.60 క్వింటాళ్లు
– కోమాండ్లపల్లి సెంటర్ లో,9,357.60 క్వింటాళ్లు – సుగ్లాంపల్లి సెంటర్ లో, 15,786 క్వింటాళ్లు
– ఏఎంసి, సుల్తానాబాద్ సెంటర్ లో 33,242.40 క్వింటాళ్లు
– కందునూరిపల్లి సెంటర్ లో 16,041.20 క్వింటాళ్లు

మొత్తం 1,81,406.40 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగినదనీ తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు,చింతకుంట విజయ రమణా రావుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు, జిల్లా డీ సి ఎస్ ఓ, డి ఎం సి ఎస్, డి సి ఓ, ప్రజాప్రతినిధులకు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. వెంకటేశ్వర్లుకు సంఘ పాలకవర్గ సభ్యులకు సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్ కు సంఘ సిబ్బందికి, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు, సెంటర్ సిబ్బందికి, హమాలీలకు ముఖ్యంగా రైతు సోదరులకు శ్రీగిరి శ్రీనివాస్,హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం

○ అవినీతి లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం..
○ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు,కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు×.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మనందరికీ గర్వకారణమైన రోజు అని అన్నారు.ఈ రాష్ట్ర సాధన కోసం ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటూ,రాష్ట్ర సాధన వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించబడిందని తెలిపారు. వ్యవసాయం,విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసిందన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు సామాజిక సామరస్యం, శాంతి భద్రతలు కూడా బలోపేతమయ్యాయని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి కష్టపడి పనిచేసినప్పుడే రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు,అధికారులు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ గత మూడు దశాబ్దాలుగా ఎంతో అంకితభావంతో



పనిచేస్తోందన్నారు. ఒకప్పుడు సమస్యాత్మక ప్రాంతాలుగా భావించిన అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదని తెలిపారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా పగలు,రాత్రి స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడ్డాయని,ఇది పోలీసు శాఖ నిరంతర కృషి ఫలితమని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అవినీతి, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని చెప్పారు.ప్రజల భద్రత,సంక్షేమం కోసం 24/7 అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సేవా పతకాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏవో శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్, జూన్ 2: ( జనంసాక్షి)**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో సీపీఐ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైందని, పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఇప్పటికీ ప్రజల ఆశలు, ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గణేష్‌నగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తొలిదశలోనే గుర్తించిన సీపీఐ, రాష్ట్ర ఏర్పాటు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన అంశాలను వివిధ కమిటీల ముందు వివరించి, అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో సాగిన తెలంగాణ ఉద్యమంలో అప్పటి టీఆర్ఎస్‌తో పాటు సీపీఐ కూడా చురుకుగా పాల్గొన్నదని పంజాల శ్రీనివాస్ గుర్తు చేశారు. మిలియన్ మార్చ్, ధూంధాం, సాగరహారం వంటి ఉద్యమ కార్యక్రమాల్లో సీపీఐ ప్రత్యక్షంగా భాగస్వామ్యమై రాష్ట్ర సాధన కోసం పోరాడిందన్నారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని, అయితే ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం కారణంగా ప్రజలు




తరువాతి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పనిచేయాలని ఆయన కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేయడం, అర్హులైన పేదలకు పెన్షన్లు మంజూరు చేయడం, ఇళ్లు లేని వారికి గృహాలు నిర్మించి ఇవ్వడం వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్న ఉద్యమకారులను గుర్తించి, వారికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీల అమలులో వివక్ష చూపుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలు అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్రాల హక్కులను హరించే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, ఇదే విధానం కొనసాగితే తెలంగాణ ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఇల్లంతకుంట మండలం

**ఇల్లంతకుంట జూన్ 02(జనంసాక్షి )**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండలంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం, రెవిన్యూ కార్యాలయం గ్రామపంచాయతీలు, ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల కార్యాలయలలో వివిధ సంఘాల కార్యాలయాల్లో జాతీయ పతాకంతో పాటు తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..




**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతూ తమ కుమార్తెల వివాహాలను ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోగలుగుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోం దని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం

### బిజెపి గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్

**గన్నేరువరం, జూన్ 02 (జనంసాక్షి):**
జూన్ 2, తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలం. ఎందరో యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వరాష్ట్రమే తెలంగాణ అని, ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణ ప్రజలందరికీ బిజెపి గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున గన్నేరువరం మండలకేంద్రం లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ జాతీయ జెండాను ఎగరవేసి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1997లోనే కాకినాడ తీర్మానంలో "ఒక ఓటు – రెండు రాష్ట్రాలు" అని ప్రకటించి, తెలంగాణ డిమాండ్‌కు జాతీయ స్థాయిలో పూర్తి రాజకీయ మద్దతునిచ్చిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. నాడు పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ "చిన్నమ్మ"గా తెలంగాణ బిల్లు పాస్ కావడానికి పోషించిన పాత్రను ఈ గడ్డ ఎన్నటికీ మరవదన్నారు. నాడు బీజేపీ అండగా నిలబడకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బిల్లును ఆమోదించేదే కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కొందరి కుటుంబ స్వార్థం కోసం కాదు, అమరవీరుల ఆశయాల కోసం. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో సాగిన ఉద్యమంలో యువత, విద్యార్థులు ప్రాణాలు అర్పించారు కానీ, గత12 ఏళ్లలో ఆ ఆశయాలు ఎంతవరకు నెరవేరాయో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ నిరాశ, పేదరికం, అవినీతి వల్ల తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. తెలంగాణను నిజమైన "బంగారు తెలంగాణ"గా మార్చడం, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం, యువతకు ఉపాధి కల్పించడమే బీజేపీ ధ్యేయం అని తెలిపారు. అమరవీరుల ఆశయాలు నెరవేరాలన్నా, తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య పాలన రావాలన్నా అది కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రాంచంద్రం,మచ్చ సాయి కృష్ణ, గాలిపెల్లి శంకర్, పుల్లెల జగన్,టేకు అనిల్,సిరిగిరి తిరుపతి,గంట గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ సొసైటీలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జూన్ 2(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, కమిటీ సభ్యులు సాన వేణు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డి. కృష్ణమూర్తి, జి. ఓంకార్‌తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యమకారుల హక్కుల సాధనకు సమిష్టి కృషి కొనసాగుతుంది : కొమ్మేట రాజు

**ముస్తాబాద్ జూన్ 2 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కొమ్ము బాలయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘ పోరాటం చేసి అపార త్యాగాలు చేసిన ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తోందని, వారికి సముచిత గుర్తింపు, గౌరవం, సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల పేర్కొన్నారు. మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజు కొమ్ము బాలయ్యను శాల తో ఘనంగా సన్మానించారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జూన్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టి జానయ్య జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఓదెల యాదవ్, మదన్మోహన్, గంగాధర్ లింగాల, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జర్నలిస్ట్ సుదర్శన్ గౌడ్, లింగమ్ యాదవ్‌తో పాటు పలువురు టీఆర్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులు తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.





## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఆర్డీవో

**బోధన్, జూన్ 2 (జనంసాక్షి) :**
మంగళవారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోధన్ ఆర్డీవో విజయ కుమారి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలన అధికారి పి. వెంకటేష్, బోధన్ తహశీల్దార్ పి. విఠల్, ఏటీవో, రెవిన్యూ సిబ్బంది, ట్రెజరీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్ జూన్ 02 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉత్తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారి తాజా ఫలితంగా సహకారం తెలంగాణ 60 సంవత్సరాల పోరాటాన్ని గుర్తించిన సోనియాగాంధీ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటుచేసిన సోనియాగాంధీ అన్నారు కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు సంక్షేక పథకాలు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు సన్న బియ్యం రైతుబంధు రుణమాఫీ చేయడం జరిగింది వైద్యం విద్య ప్రతి ఒక్కరికి అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ జిల్లా చైర్మన్ కొండం రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, పోతుల ఒకసారి మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎడపల్లి, జూన్ 2 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ దత్తాద్రి, పోలీస్ స్టేషన్లో ఎస్సై రమ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పోల మల్కారెడ్డి జాతీయ జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, వార్డు మెంబర్లు, సహకార సంఘం కార్యదర్శి రాజారామ్, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

**ఎడపల్లి, జూన్ 2 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం అధికారులు తనిఖీ చేశారు. ఈ మేరకు ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, మండల వ్యవసాయశాఖ అధికారి సిద్ధి రామేశ్వర్, ఎఎస్ఐ షకీల్ లు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి విత్తనాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం సూచించిన విధంగా విత్తనాలను సరైన ధరకు అందిస్తున్నారో లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎరువుల దుకాణదారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు రసీదులను తప్పక అందించాలని రసీదులు అందించని ఎరువుల దుకాణదారులపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.



## అక్రమ దుకాణాలను తొలగించాలని బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి

**బోధన్, జూన్ 2 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలో అక్రమంగా వెలిసిన దుకాణాలను తొలగించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వేసిన దుకాణ కోకలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు వినతి పత్రం అందించారు. మున్సిపాలిటీ సిబ్బంది కక్షపూరితంగా హిందువుల దుకాణాలు తొలగించాలని ఇబ్బంది పెట్టడం సరికాదని, తొలగిస్తే బోధన్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఉన్న అన్ని దుకాణాలు తొలగించాలని కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ జాదవ్ కృష్ణ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ బిజెపి మున్సిపల్ కౌన్సిలర్స్ కొలిపాక రేణుక బాలరాజు, రాజుల దేవి లక్ష్మీ పూజిత పవన్, గుంత అబ్బవ్వ, గుంత గంగాధర్, మాజీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, బీజేవైఎం ప్రెసిడెంట్ ఎనుగంటి గౌతమ్ గౌడ్, దుర్గాప్రసాద్, చరణ్ చింటూ, శ్రీనివాస్, అనిల్, బిల్ల విజయ్, కప్ప.లింగం, భీమ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోధన్, జూన్ 2 ( జనంసాక్షి ) :**
బోధన పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలో తెలంగాణ తల్లికి, అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ తూమ్ పద్మ శరత్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి ఉద్యమ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దామోదర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం ప్రజల ఆకాంక్షల ఫలితమని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దామోదర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పాషా మోహిన్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నవీన్, కౌన్సిలర్లు రామరాజు, జహీరుద్దీన్, అది నారాయణ, మాజీ కౌన్సిలర్ మీర్ నజీర్ అలీ, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా రైల్వే కమాన్



పక్కన జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కొలిపాక రేణుక బాలరాజు, రాజుల దేవి లక్ష్మీ పూజిత పవన్, గుంత అబ్బవ, గుంత గంగాధర్, మాజీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, బీజేవైఎం ప్రెసిడెంట్ ఎనుగంటి గౌతమ్ గౌడ్, దుర్గాప్రసాద్, చరణ్ చింటూ, శ్రీనివాస్, వినయ్, అడ్లూరి ఫణి, అనిల్, కనిగంటి ఫణీంద్ర, బిల్ల విజయ్, కప్ప లింగం, భీమ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో భక్తుల రద్దీ

**మల్యాల జూన్ 1 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది స్వామి వారి పర్వదినము వేసవి సెలవులు కావడంతో భక్తులు స్వామి వారి దర్శనానికి పోటెత్తారు,తెల్లవారుజామున కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కు లు చెల్లించుకున్నారు.క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా దర్శించు కున్నారు.అధికారులు భక్తులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేశారు.





## ఎల్లారెడ్డిలో ట్రేడ్ యూనియన్ ఎన్నిక

ఎల్లారెడ్డి (జనం సాక్షి) జూన్ 2
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో మొట్టమొదటిసారిగా 13 మంది సభ్యులతో యూనియన్ స్టేట్ కమిటీ సభ్యులు వసీమ్, రాజశేఖర్ ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇది కార్మికులకు చట్టపరమైన రక్షణను, సమ్మె చేసే హక్కును, యజమాన్యంతో చర్యలు జరిపే హక్కును కల్పిస్తుందని యజమానులు కార్మికుల మధ్య సంబంధాలను క్రమబద్ధీకరిస్తుందని తెలిపారు.



## గ్రామ పంచాయతీ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు గ్లోవ్స్, తువ్వాలల పంపిణీ

మల్లాపూర్,జూన్ 02(జనంసాక్షి)

మేజర్ గ్రామ పంచాయతీ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పారిశుద్ధ్య కార్మికులకు గ్లోవ్స్ మరియు తువ్వాలలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా సాగిన ఉద్యమం, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.సుమారు ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, సకల జనుల సమ్మె మరియు ఎంతో మంది అమరుల ప్రాణత్యాగాల ఫలితంగా జూన్ 2, 2014న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. ఈ దినోత్సవం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు మరియు ప్రత్యేక సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, కార్యదర్శి గూరుడు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్,ముత్యాల గంగా రాజం, భుక్యా శేఖర్,భా.జ.పా మండల నాయకురాలు ఎర్ర లక్ష్మి, కదుర్క లక్ష్మి –రాజేందర్, కాషవత్తుల లక్ష్మి –గంగా రెడ్డి,అల్లె లత –చంద్రయ్య,ఏనుగు లక్ష్మి –వెంకట్ రెడ్డి,నాయకులు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముద్దం శరత్ గౌడ్, సంఘ గంగా రాజం,సుంకెట జీవన్ రెడ్డి,బొక్కల నాగరాజు, ఏదులపురం శంఖర్,కుంట రాజు గౌడ్, మకిలి రాకేష్,ఉయ్యాల లక్ష్మణ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్,నల్ల రాజేశ్వర్, అమన్, అంగన్వాడీ టీచర్స్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగఫలం రాష్ట్ర ఏర్పాటు

### చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 02 (జనంసాక్షి)

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్× మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది అంతా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆమె ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అన్వార్,మహేష్, జావీద్,వాజీద్, అంజాద్, రాజమణి గణేష్, యునుస్, కొత్తపల్లి లలిత చిట్టి బాబు,సత్యం, వనిత రామ్మోహన్, గ్యార అఖిల, భూపాతి, లడ్డు, హఫీజ్, లక్ష్మణ్, మన్సూర్, ప్రభాకర్, ఐజాజ్ హుస్సేన్, నర్సింలు, శ్రీకాంత్, వంశీ కృష్ణ ,శ్వేత, భాను ,ప్రీతి విపుల్, లక్ష్మణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వినోద, గంట మధు కృష్ణ, మాధవి ,రాణి, కో ఆప్షన్ అస్మా ముబాషీర్ అలీ, కుంభలా రవి ,కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంతా రావు, ఆర్వో గోపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## రెపరెపలాడిన జాతీయ పతాకం

గంభీరావుపేట జూన్ 02(జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గంభీరావుపేట మండలం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు గంభీరావుపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మారుతి రెడ్డి, జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించారు అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు హమీద్ బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కోడె రమేష్, జాతీయ జెండా ఆవిష్కరించి మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు తెలంగాణ రాష్ట్ర జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్లు జెండా ఆవిష్కరించి వందనం చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించడం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగదనం ఎన్నటికీ మరవరాదని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాసర లో ఐ ఐ ఐ టీ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

మల్లాపూర్, జూన్ 02(జనంసాక్షి)

ఆదర్శ పాఠశాల పదవ తరగతి టాపర్స్ సెవ్వ రిశ్వంత్ 570,బొక్కల చరణ్య 568,చిట్ల రాఘవి 564 అను విద్యార్థులు బాసర ఐఐఐటి లో సీట్లు సాధించిన సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ పాలక వర్గం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ యువత చిన్న వయసు నుండే చదువు పై ఆసక్తి పెంపొందించుకొని శ్రద్ధ తో, పట్టుదల తో ఉన్నత చదువులు చదివి జీవితం లో స్థిరపడాలని కోరి,మాజీ వార్డు సభ్యులు బొక్కల చరణ్య తండ్రి అయిన బొక్కల నాగరాజు ను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి,కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,భా. జ.పా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి,వార్డు సభ్యురాళ్లు అల్లె లత–, చంద్రయ్య,కదుర్క లక్ష్మి,ముత్యాల గంగా రాజం, కొంపెల్లి రాకేష్,ముష్కరి రమేష్,ఎనుగంటి నరేష్,ఏనుగు లక్ష్మి,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక లో ఘనంగా ప్రభుత్వ కార్యాలయాంలోతెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

వీణవంక జూన్ 2 (జనంసాక్షి)

వీణవంక మండలంలోని ప్రభుత్వ కార్యాలయాంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజమల్లయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కత్తి శ్రీధర్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి,సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ మాఊరవు విజయ భాస్కర్ రెడ్డి,పలు గ్రామ పంచాయతీ కార్యాలలో సర్పంచులు జాతీయ పతాకం ఎగురవేసి ఆవిర్భావ ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అధికారులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ ఏర్పాటు వాదం జరిగింది.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతోమంది ఉద్యమకారులు మృతి చెందారని వారికి నివాళులు అర్పిస్తూ గుర్తుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్ రెండవ తేదీన ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలలో వేడుకలను నిర్వహించారని వారు పేర్కొన్నారు. అనంతరం సీటు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎల్లారెడ్డి (జనంసాక్షి) జూన్ 2



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సోనియా గాంధీ కి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో శాసనసభ్యులు మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ , ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకట్రాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వీణవంక లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వీణవంక జూన్ 2 (జనంసాక్షి)

వీణవంక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆవిష్కరిం చారు. స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించి పోయిన



సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతిరెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వావిలాల సత్యనారాయణ, నాయకులు పంజాల సతీష్,మ్యాక వీరయ్య, పానుగంటి మధుకర్, కట్కూరి ఉపేందర్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,రాపర్తి రవి,చేపూరి రాజు, జున్నుతుల మల్లా రెడ్డి,గాజుల శ్రీనివాస్, వెంకటస్వామి, కండె మహేందర్, మోటం శ్రీనివాస్, తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు

పెద్ద కొడప్గల్ జూన్ 02 (జనంసాక్షి):



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బిఆర్ అభినవ్ చందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం, ఆర్ఐ అంజయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినదని, ప్రజలందరికీ వనరులు అందుబాటులో ఉంటున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, కాలేజెస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమరవీరుల, తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమేని, పలువురి పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 2014లో సాధ్యమైనదని, మన దేశంలోని 29 రాష్ట్రంగా పరిగణించడం జరిగిందని వారు చెప్పారు. మన రాష్ట్రం మన వనరులతో మన అభివృద్ధిని సాధ్యం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ వివక్షకు గురైనప్పటికీ పలు ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించిందని చెప్పారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలతో పాటు, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధిని శరవేగంగా సాధిస్తున్నామని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి అయిన కాలోజి నారాయణరావు, దాశరథి, సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ , కొమరం భీమ్ తదితరుల నుండి స్ఫూర్తిని తీసుకొని పోరాటపటిమను కొనసాగించి ఎటువంటి జాప్యం లేకుండా దీటుగా సమాధానాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించచేసుకున్నామని, కలను సహకారం చేసుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకమైన ప్రణాళికలతో, కార్యక్రమాలతో మనం అన్ని రంగాలలో రాణిస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ.. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నామని వారు చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేకంగా ఉద్యమాల సమయంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల పాత్ర చాలా మరువలేనిదని చెప్పారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర గేయాలను ఆలపించి రాష్ట్రం పట్ల బాధ్యతను, ఆప్యాయతను పెంపొందించారు. వేడుకలలో భాగంగా పలువురు ఉపాధ్యాయులు నృత్యాలు చేసి ఆలోచింప చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల, కళాశాలల, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**గన్నేరువరం, జూన్ 02 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు (కేసీఆర్) పంపించిన తెలంగాణ ఆత్మగౌరవ ప్రతిజ్ఞను చదివి వినిపించారు. తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుల ఆశయాల సాధనకు కట్టుబడి పని చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తీగల మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కుసుంబ నవీన,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్,బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు న్యాత సుధాకర్, గన్నేరువరం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు చింతల రవి, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ గొల్లపల్లి రవి, గన్నేరువరం సింగిల్ విండో డైరెక్టర్ బోయిని అంజయ్య,చాకలివాని పల్లె టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని బాలయ్య, గన్నేరువరం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొట్టె భూమయ్య, మైలారం మాజీ సర్పంచ్ జక్కనపల్లి సత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు బాలయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలోనే కాదు.. ఆధ్యాత్మిక వైభవంలోనూ..

- ○ రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దుతున్న ఘనత మంత్రి శ్రీధర్ బాబుదే..
- ○ పెద్దపల్లి పార్లమెంటరీ కాంగ్రెస్ నేత ఆసంపల్లి శ్రీనివాస్..



**అంతర్గాం, జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధిలోనే గాకుండా ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్న ఘనత మంత్రి శ్రీధర్ బాబుకే దక్కుతుందనీ, అందుకు కాళేశ్వరం వద్ద జరిగిన సరస్వతీ నది అంత్య పుష్కరాలే నిదర్శనమని పెద్దపల్లి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నేత ఆసంపల్లి శ్రీనివాస్(వాసు) అన్నారు. మంథని నియోజక వర్గం లోని కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమంలో సరస్వతీ అంత్య పుష్కరాల ముగింపు ఉత్సవాలకు హాజరైన ఆయన మంత్రి శ్రీధర్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాళేశ్వరం ఆలయంను గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తుండటం హర్షణీయమని పేర్కొన్నారు. భక్తుల కోసం తొలిసారిగా టెంట్ సిటీ ఏర్పాటు చేయడం అమోఘమన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు దేశం నలుమలల నుంచి భక్తులు కాళేశ్వరం క్షేత్రంకు వచ్చేలా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ పుష్కరాలతో తెలంగాణ ప్రపంచ పటంలో గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రుద్ర సంతోష్, వరాల నర్సింగం, మిర్యాల శ్రీధర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### భూషణరావుపేట లో కేతూ బచావో ఆబియన్ కార్యక్రమం

**కథలాపూర్ జూన్ 02(జనంసాక్షి)**
మండలం లోని భూషణ్ రావుపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి యోగిత అధ్యక్షతన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం చేసే దిశగా రైతులను ప్రోత్సహించడం జరిగింది,మరియు నేల ఆరోగ్యం కాపాడడానికి పచ్చి రొట్ట ఎరువులు నేలలో కలియదున్నలని దీని వల్ల ఒక యూరియా బ్యాగ్ లో ఉండే నత్రజని పోషకం భూమికి అందుతుందని కాబట్టి ఒక యూరియా బ్యాగ్ తగ్గించుకోవచ్చని తెలిపారు మరియు అలాగే సన్న రకాల పండించి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహం పొందాలని మరియు ప్రకృతి వ్యవసాయం వలన మన నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు అలాగే ఎల్నినో ప్రభావం గురించి తెలియచేస్తూ ఆరుతడి పంటలను సాగు చేయాలని మరియు ఆయిల్ పామ్ తోటలు పెట్టుకుంటే రైతులకు నాలుగు సంవత్సరాల తర్వాత నెల నెల మంచి ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం మహేందర్, ఉప సర్పంచ్ కమ్మంపల్లి గంగా పోచయ్య అలాగే వార్డు మెంబర్లు అరుణ్, ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, ఏఈఓ హరీష్, అభ్యుదయ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలాంగాణ ఆవిర్భావ దినోత్సవం

**మల్లాపూర్, జూన్ 02(జనంసాక్షి)**
మండలం లోని సాతారం గ్రామ పంచాయతీ ఆవరణ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా సాగిన ఉద్యమం, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.సుమారు ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, సకల జనుల సమ్మె మరియు ఎంతో మంది అమరుల ప్రాణత్యాగాల ఫలితంగా జూన్ 2, 2014న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. ఈ దినోత్సవం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు మరియు ప్రత్యేక సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది అని అన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సానిటరీ కిట్టులను అందజేసి వారిని సన్మానించారు. మలిదశ తెలంగాణ కొరకు పోరాడిన గ్రామ ఉద్యమకారులను సర్పంచ్, ఉప సర్పంచ్ బేతి జగన్ పాలకవర్గ సభ్యులు వారిని సన్మానించారు. అలాగే గ్రామంలో ఐఐఐటి బాసరలో సీటు సాధించిన శివరాత్రి శ్రావ్యను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు మరియు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు కార్యదర్శివినోద్ తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే

**పెద్ద కొడప్గల్ జూన్ 02 (జనంసాక్షి):**
పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి పథకం ఆర్థిక భరోసా అని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. మంగళవారం పెద్ద కొడప్గల్ రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తదనంతరం తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ... 38 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో బిఆర్ అభినవ్ చందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శామప్ప, మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సర్పంచులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు

**కరీంనగర్ అర్బన్, జూన్ 02 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని పారమిత విద్యా సంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలలో పతాక ఆవిష్కరణ చేసారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి, తెలంగాణ చరిత్ర గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,



అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## టెన్త్‌లో 572 మార్కులు..

### మొర్రాయిపల్లె విద్యార్థిని ఘనంగా సన్మానించిన కేటీఆర్

ముస్తాబాద్ జూన్ 2 (జనంసాక్షి)
గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మొర్రాయి పల్లె గ్రామానికి చెందిన పల్లె దేవయ్య మేనల్లుడు మందుగుల సాయి త్రిలోక్ పదవ తరగతిలో 572, మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కేటీఆర్ చేతుల మీదికి ట్యాబ్ లను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ విద్యార్థుల కష్టానికి గుర్తింపుగా అందిస్తున్న ఈ ప్రోత్సాహం మరింత ఉన్నంత లక్ష్యాలను సాధించేందుకు స్ఫూర్తినిస్తారని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరం అన్ని ట్యాబ్ లను విద్యాభివృద్ధికి వినియోగించుకోవాలని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొర్రాయి పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె దేవయ్య, విద్యార్థి తల్లిదండ్రులు రమేష్ మంజుల పాల్గొన్నారు.



**నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామం లో తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన గన్నారం గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ గన్నారం గ్రామ సెక్రెటరీ మరియు గన్నారం కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు బద్దం రెడ్డి మల్లేష్ రెడ్డి నాయన సాయిలు బైరయ్య ఉపసర్పంచ్ వెంకట్ గోపి ఎర్రసైలు దగ్గిరాజ గౌడ్ గంగాధర్ గౌడ్ , ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు .**

## గన్నేరువరం మండల వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా

**గన్నేరువరం, జూన్ 02 (జనంసాక్షి):** గన్నేరువరం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ



కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కనకయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై జి.నరేందర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు

**ముస్తాబాద్ జూన్ 02 (జనంసాక్షి)**
ముస్తాబాద్ పట్టణంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో గుడిసెలు ఉండకూడదు ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంతింటి కలను నెరవేర్చుకొని సొంతింటిలో బతకాలి అనే ధ్రుడ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని తీసుకున్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా ప్రతి పేదవాడికి అందిస్తూ దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా వారి అకౌంట్లోనే డబ్బులు వేస్తూ పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని రెండో విడతగా మరో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేయడం ప్రజా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు జోడెడ్ల లాగా పరిగెత్తిస్తూ ప్రతి పథకాన్ని పేదలకు మహిళలకు అనుసంధానం చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతున్న రేవంత్ రెడ్డి గారికి పేదల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు మండల ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ,వార్డు మెంబర్ రంజాన్ నరేష్ ఎదునూరి భానుచందర్, ఆరుట్ల మహేష్ రెడ్డి, బద్దిపడిగే అనిల్ రెడ్డి ,మిడిదొడ్డి భాను, కుమార్ ,ఎద్దండి మహేందర్ రెడ్డి ,ఉచ్చిడి బాల్ రెడ్డి, సారగు రాకేష్ ,బండారి సాయి, తలారి నర్సింలు , నల్ల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వీణవంక జూన్ 2 (జనంసాక్షి)**
వీణవంక మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళ వారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ




వేడుకలు వీణవంక మండల కేంద్రంలో సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్,జడల రమేష్,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన పార్టీ,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన పార్టీ బీఅర్ఎస్ పార్టీ అని గ్రామ శాఖల అధ్యక్షులు ఈ సందర్భంగా వారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, జడల రమేష్,రాయిశెట్టి శ్రీనివాస్, తాళ్లపల్లి మహేష్,అడిగొప్పుల సత్యనారాయణ,చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి,మోరే సారయ్య, యాసీన్,క్రాంతి, మధు తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 2 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగరవేశారు. వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కె.ఎస్బి.కుమారి తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పుల్కం రాజు, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాసులు, పట్టణంలో వివిధ పార్టీల నాయకులు జెండాను ఎగరవేశారు.

## న్యాయవాదుల తరపున రాష్ట ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు పై హర్షం..

### రేవంత్ రెడ్డి చొరవకు ధన్యవాదాలు.. న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్..

**జగిత్యాల ( జూన్ ,2) జనంసాక్షి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత, గౌరవం, స్వతంత్ర వృత్తి నిర్వహణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని న్యాయవాది, బీసీ సంఘం సంఘం అధికార ప్రతినిధి కూర్మాచలం ఉమా మహేష్ అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది ఉమా మహేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి, న్యాయ శాఖ మంత్రి, ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తారనీ గుర్తు చేశారు. విధి నిర్వహణలో భాగంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న బెదిరింపులు, దాడులు, అవమానకర ఘటనలను నివారించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందాని తెలిపారు. ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందనీ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే న్యాయవాదుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఈ చట్టాన్ని అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా న్యాయవాదుల సంక్షేమం, వెల్ఫేర్ ఫండ్ బలోపేతం, యువ న్యాయవాదులకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. "న్యాయవాదుల భద్రతకు చట్టబద్ధ రక్షణ కల్పించడం ద్వారా ప్రభుత్వం న్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచిందాని , ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వానికి తెలంగాణ న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ" న్యాయవాది ఉమా మహేష్ పేర్కొన్నారు.

### గన్నేరువరం మండల వ్యవసాయ శాఖలో

## ఏఈఓగా ముగ్గురు పదవి బాధ్యతలు

**గన్నేరు వరం,జూన్ 02 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలో వ్యవసాయ శాఖలో ఏఈఓ బదిలీల్లో భాగంగా





గన్నేరువరం మండలానికి ముగ్గురు ఏఈఓ లు బదిలీపై వచ్చారు. గన్నేరువరం క్లస్టర్ కి ఏఈఓ గా వంశీకృష్ణారెడ్డి మానకొండూర్ నుండి బదిలీపై వచ్చి మంగళవారం వీధుల్లో చేరారు.గన్నేరువరం, చొక్కారావుపల్లి, చాకలివానిపల్లి,యస్వాడా గ్రామాలకు వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తిస్తారు.ఖాసీంపేట క్లస్టర్ కి ఏఈఓ గా వంశీధర్ గౌడ్ గంగాధర మండలం నుండి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.ఖాసీంపేట, పారువెళ్ల, మైలారం,సాంబయ్యపల్లి, గ్రామాలకు వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తిస్తారు. గునుకుల కొండాపూర్ కి అనూష రెడ్డి ఖాసీంపేట నుండి బదిలీపై వచ్చి గుండ్లపల్లి,గునుకుల కొండాపూర్,చీమలకుంటపల్లి, జంగపల్లి, పీచుపల్లి, గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తిస్తారని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు..

## అభివృద్ధిలో ఆదర్శం కరీంనగర్ జిల్లా..

# సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యం..

- అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ
- అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా రాష్ట్రం
- సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రగతి పథంలో తెలంగాణ
- ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి) :**
అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.

**12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకారణం**

2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం నేడు అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతోం దని పేర్కొన్నారు.

**'తెలంగాణ రైజింగ్ - 2047'తో ప్రపంచ ఆర్థిక శక్తిగా రాష్ట్రం**

తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047" దిశానిర్దేశక పత్రాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాల ను పెంచడం, సంపద సృష్టించడం, ఆ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విజయవంతం**

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిని ప్రతి ఇంటికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" జిల్లాలో విజయవం తంగా అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. 2,913 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించారు. జిల్లా యంత్రాంగం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 78 కంపెనీలు పాల్గొని 292 మందికి ఉద్యోగాలు కల్పించాయన్నారు.

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి..**

మహిళల ఆర్థిక సాధికారత కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు చేసిన 7.39 కోట్ల ఉచిత ప్రయాణాలకు గాను రూ.334 కోట్ల లబ్ధి చేకూరింద న్నారు. జిల్లాలో 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందించా మని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.29.78 కోట్లు వ్యయం చేసిందన్నారు.

**గృహజ్యోతి పథకం ద్వారా 153 కోట్ల లబ్ధి..**

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1,73,627 మంది వినియోగదారులకు
రూ.153 కోట్ల లబ్ధి చేకూరింది.
రైతు భరోసా – రైతు బీమాతో రైతుకు అండగా ప్రభుత్వం.

**రైతుభరోసా పథకం ద్వారా: 1,93,544 మంది రైతులకురూ.143.35 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు.**

**రైతు బీమా పథకం ద్వారా:**
మరణించిన 267 మంది రైతుల కుటుంబాలకు రూ.13.35 కోట్ల పరిహారం అందించామన్నారు.
ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద:**
10,114 మంది లబ్ధిదారులు ఎంపిక.. 7,076 ఇండ్లు నిర్మాణ దశలో 2,081 కుటుంబాలు గృహప్రవేశం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.
ధాన్యం కొనుగోళ్లలో రికార్డు..

**యాసంగి సీజన్‌లో: 319 కొనుగోలు కేంద్రాల ద్వారా2,90,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.554 కోట్లు జమ చేశామని మంత్రి పేర్కొన్నారు. అలాగే 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు.**

**సన్నబియ్యం పంపిణీ - రేషన్ కార్డుల మంజూరులో విశేష పురోగతి..**
జిల్లాలో విద్యార్థులకు 279 మెట్రిక్ టన్నుల సన్నబియ్యంతో భోజనం మధ్యాహ్న భోజన పథకానికి ప్రతి నెల 600 క్వింటాళ్ల సన్నబియ్యం 45,920 కొత్త రేషన్ కార్డులు మంజూరు.. 96,775 మంది కొత్త సభ్యుల చేర్పు 3.20 లక్షల కుటుంబాలకు ప్రతి నెల 6,021 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ జరుగుతోందన్నారు.

**మహిళా సంఘాలకు వందల కోట్ల రుణాలు..**
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 980 స్వయం సహాయక సంఘాలకు రూ.147 కోట్ల రుణాలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 118 సంఘాలకు రూ.17.70 కోట్ల బ్యాంకు లింకేజీ
అందించగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల రుణాలు అందించామ ని తెలిపారు.

**పింఛన్లు - చీరల పంపిణీ - మత్స్యకారులకు ప్రోత్సాహం**
1,33,293 మందికి ప్రతి నెల రూ.31.32 కోట్ల చేయూత పింఛన్లు.. 1.41 లక్షల మంది మహిళలకు ఉచిత చీరల పంపిణీ
స్వయం సహాయక సంఘాలకు రూ.10 లక్షల విలువైన మొబైల్ ఫిష్ రిటైల్ యూనిట్లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.
విద్యారంగంలో అద్భుత ఫలితాలు
ఈ విద్యా సంవత్సరంలో:
13,137 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలు రాయగా 12,949 మంది ఉత్తీర్ణులు98.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.
అలాగే:
58 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం సుమారు 1,000 మంది విద్యార్థులకు సమ్మర్ క్యాంపుల ద్వారా శిక్షణ అందించినట్లు చెప్పారు.
ఎస్సీ, బీసీ విద్యార్థులకు భారీ ప్రోత్సాహం
2,535 మంది ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ ప్రవేశాలు 29,240 మంది బీసీ విద్యార్థులకు రూ.74.43 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించినట్లు మంత్రి వెల్లడించారు.



కళ్యాణలక్ష్మి – షాదీ ముబారక్ ద్వారా వేలాది కుటుంబాలకు సహాయం..
1,836 మందికి కళ్యాణలక్ష్మి 458 మందికి షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.
ఆరోగ్యశ్రీతో 52 వేల మందికి ఉచిత వైద్యం

**రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా: 38 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో**
52,116 మందికి ఉచిత శస్త్రచికిత్సలు ఇందుకోసం ప్రభుత్వం రూ.139 కోట్లు చెల్లించిందని చెప్పారు.

**అంగన్‌వాడీల ద్వారా తల్లులు, పిల్లలకు పోషకాహారం**
జిల్లాలోని 777 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 7,579 మంది గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనం 46,069 మంది చిన్నారులకు బలవర్ధక ఆహారం అందిస్తు న్నామని తెలిపారు. వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం మైత్రి క్లినిక్ విజయవంతంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.

**ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి**
జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, న్యాయాధి కారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, తెలంగాణ ఉద్యమ కారులు, జర్నలిస్టులు, జిల్లా ప్రజలందరికీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సీతా రామచంద్ర జిల్లా సమైక్య ప్రతినిధులకు స్వశక్తి మహిళా సంఘాలకు 116 కోట్ల 10 లక్షల రూపాయల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కును మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టరు అందించారు.
"అమరవీరుల ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది" అని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వారి ప్రతిభను గుర్తిస్తూ అతిథులు జ్ఞాపికలను అందించారు. అదేవిధంగా మంత్రి ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు.
ఉద్యోగ నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు పలువురు పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. ఇంతకుముందు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కమిషనర్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఆర్టీసి మెంబర్ పదాల రాహుల్, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న,
పలువురు అధికారులు, ప్రము ఖులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో..**
జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్లో..**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్

**వీణవంక జూన్ 2 (జనంసాక్షి)**

వీణవంక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం వీణవంక మండల కేంద్రంలో ఘనంగా వీణవంక బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వేడుకలను నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ అమరుల త్యాగాలు,ప్రజల ఆకాంక్షలు, ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు.మన భాష,మన యాస,మన సంస్కృతి,మన సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా మరింత గర్వంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మండల సీనియర్ నాయకులు అయిత రాంబాబు,మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ దాసరి భాస్కర్,ముత్యాల రవీందర్,మండలం ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్, మండల ఉపాధ్యక్షులు పర్లపల్లి స్వామి,కొండల్ రెడ్డి,కేడీసీసీ డైరెక్టర్ తిరుమల్,యువమోర్చా మండల అధ్యక్షులు హరికృష్ణ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మల్లేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అప్పని కొమురయ్య,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి,ఎనగంటి శ్రీనివాస్,సముద్రాల దామోదర్, మారం తిరుపతి రెడ్డి,బూతు అధ్యక్షులు దేవాల్ రెడ్డి,మోటం శ్రీనివాస్,కంకల సంతోష్,తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### కేసీఆర్ నాయకత్వం లోనే తెలంగాణ ప్రగతి..

### మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 2 (జనంసాక్షి)**

వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్ష వల్లే 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు.ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు. రైతుబంధు,ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి పథకాలతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించాలని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కదలిరావాలని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రెడ్డీవేణి పర్శరాములు, ముత్త సంజన మహేష్, ఉప సర్పంచ్ పండుగ శంకర్,ఇర్నాల రాజు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముత్తారంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముత్తారం జూన్ 02(జనంసాక్షి)**



పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేష్,పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎన్ రవికుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అనూష, పశు వైద్యశాలలో కళ్యాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరేందర్ రావు,సింగిల్ విండో కార్యాలయంలో అల్లాడి యాదగిరి రావు, ఐకేపి కార్యాలయంలో స్వరూప, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రాజేంద్రప్రసాద్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు బియ్యని శివ కుమార్,సుధాటి రవీందర్ రావు,మెంగని సమత,పోతిపెద్ది కవిత,అత్తే చంద్రమౌళి, రాపెల్లి రాజయ్య, పేగడ తిరుమల, చొప్పరి సంపత్, పోతిపెద్ది కవిత,ఇండ్ల కృష్ణవేణి, బొంతల అన్నపూర్ణ, గడ్డం రాజేశం,ఊట్ల చరణ్, తాని ప్రభాకర్,జాతీయ పతాకాలను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం పలు గ్రామలలో ప్రభుత్వ అభివృద్ధి పనులను పరిశీలించి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి.ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, జూన్ 2: (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, నేడు ప్రజలు స్వరాష్ట్ర ఫలాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ గిరిసింహారావు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి ఎం. రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్, జోనల్, రీజనల్ మేనేజర్ కార్యాలయాల సూపర్వైజర్లు జి. శ్రీధర్, కొండ సత్యం, బత్తిని సత్తయ్య, ఎన్. శ్రీనివాస్, కిరణ్, వేణుగోపాల్‌తో పాటు జోనల్, రీజనల్ కార్యాలయాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్రంగి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**రుద్రంగి జూన్ 2 ( జనంసాక్షి)**



రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని పార్టీల కార్యాలయాలలు మరియు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర గీతాన్ని ఆలపిస్తూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రుద్రంగి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గండి నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా చౌక్ లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు.బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో పుష్పలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై మోతిరాం,మార్కెట్ కమిటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం జాతీయ పథకాన్ని ఎగరవేశారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ వనిత లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## యజ్ఞవరాహ క్షేత్రంలో జూన్ 3 నుంచి 5 వరకు వరాహ మూలమంత్ర, సుదర్శన మూలమంత్ర సహిత శ్రీరామ షడక్షరీ సంపుటిత సుందరకాండ హోమం

**కరీంనగర్ టౌన్, జూన్ 02 ( జనంసాక్షి)**

అత్యంత పవిత్రమైన పురుషోత్తమ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని యజ్ఞవరాహ క్షేత్రంలో జూన్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు వరాహ మూలమంత్ర, సుదర్శన మూలమంత్ర సహిత శ్రీరామ షడక్షరీ సంపుటిత సుందరకాండ హోమం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ హోమ కార్యక్రమం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం స్థానాచార్యులు ఉ.వే. శ్రీమాన్ స్థలశాయి స్వామి వారి వైదిక నిర్వహణలో జరగనుంది. శ్రీమద్రామాయణంలోని సుందరకాండ కు విశిష్ట స్థానం ఉందని, భక్తిశ్రద్ధలతో సుందరకాండ పారాయణం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, కార్యజయం, విద్యాభివృద్ధి, వివాహ ప్రాప్తి, సంతాన లాభం, నవగ్రహ దోషాల నివారణ వంటి అనేక శుభఫలితాలు కలుగుతాయని పండితులు పేర్కొంటున్నారు. హోమ కార్యక్రమంతో పాటు మూడు రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటలకు ఉ.వే. శ్రీమాన్ స్థలశాయి స్వామి వారు సుందరకాండపై ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించనున్నారు. అలాగే సుందరకాండ పారాయణ దీక్ష స్వీకరించాలనుకునే భక్తులకు జూన్ 3వ తేదీ ఉదయం శ్రీమాన్ స్థలశాయి స్వామి వారి చేత ఉపదేశం అనుగ్రహించబడుతుంది. వరాహ మూలమంత్ర, సుదర్శన మూలమంత్ర సహిత శ్రీరామ షడక్షరీ సంపుటిత సుందరకాండ హోమంలో పాల్గొనదలచిన భక్తులు తమ గోత్రనామాలను యజ్ఞవరాహ క్షేత్రం కార్యాలయంలో నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



## ఏఎంసి చైర్మన్ తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన తాసిల్దార్

**రుద్రంగి జూన్ 2 (జనంసాక్షి)**

రుద్రంగి మండల కేంద్రంలో శనివారం స్థానిక ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి,చేలుకల గంగాధర్, తాసిల్దార్ చేలుకల కృష్ణ ల మాతృమూర్తి, క్రీస్తు శేషులు రుద్రంగి గ్రామ సర్పంచ్ చేలుకల గంగరాజయ్య సతీమణి చేలుకల బుచ్చవ్వ మరణించగా అట్టి కుటుంబాన్ని మంగళవారం స్థానిక తాసిల్దార్ పుష్పలత సిబ్బంది తో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ బుచ్చవ్వ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## అంబరిపేట గ్రామానికి నిధులు మంజూరు

**కథలాపూర్, జూన్ 2(జనంసాక్షి)**

కథలాపూర్ మండలం ఇప్ప పెల్లి గ్రామంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గారి ఆధ్వర్యంలో మున్నూరు కమిటీ హాల్ కోసం 400000 అలాగే వీర బ్రహ్మంగారి గుడి నిర్మాణం కోసం 400000 అలాగే గౌడ్ అన్న ల కోసం ఇటీవల కాలంలో ఈత వనం మొత్తం కాలిపోయిన ఈతవనాన్ని చూసి వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీను తక్షణమే 280000 మంజూరు చేయడం జరిగింది మొత్తం అంబర్పేట గ్రామానికి 10 లక్షల 80000 రూపాయలు మంజూరు చేసిన ఆది శ్రీనివాస్ కి అంబరిపేట గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



# ఆర్‌జీ-1 ఏరియాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ రన్, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి..




**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి, తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు మరియు అమరవీరుల స్మారక స్తూపానికి జీఎం, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ గీతాలాపనతో కార్యక్రమం కొనసాగగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించబడ్డాయి. తదుపరి జీఎం కార్యాలయం వద్ద జ్యోతి ప్రజ్వలన నిర్వహించి, పచ్చజెండా ఊపి “తెలంగాణ రన్”ను లలిత్ కుమార్ ప్రారంభించారు. జీఎం కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ఐక్యత, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. సింగరేణి సంస్థ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం ద్వారా బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఉద్యోగి తన వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజోయ్ మజుందర్, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ఇన్‌చార్జ్ రాజు, ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, సీఎంఓఐ కార్యదర్శి కోలా మల్లేష్, ఏజీఎంలు రామ్మోహన్ రావు, అంజనేయులు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏజెంట్లు రమేష్, చిలుక శ్రీనివాస్, అధికారులు ధనలక్ష్మి భాయి, జితేందర్ సింగ్, వరప్రసాద్, పర్సనల్ అధికారులు రవీందర్ రెడ్డి, వేణు, సీనియర్ పీఓ శ్రావణ్ కుమార్, హన్మంతరావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రాంత ప్రజలు మరియు వివిధ గనుల శాఖల అధికారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సాయంత్రం జీఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జీఎం తెలిపారు. ప్రజల కోసం వివిధ రకాల ప్రదర్శన స్టాల్స్, రుచికరమైన ఆహార పదార్థాల స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకోనున్నాయని పేర్కొన్నారు.

# ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి ఏకు మార్చాలి..

## మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్..



**అంతర్గాం, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బిసి ఏ కు మార్చాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగి వెనుకబడిన జాతిగా ప్రభుత్వమే గుర్తించిందని ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా బీసీడీ నుంచి ముదిరాజులను బిసి ఏలోకి మార్చాలని కోరారు. జూన్ 2ను పురస్కరించుకొని ఆసిఫాబాద్ పర్యటనకు వెళ్లి తిరిగి రామగుండం ఎన్ టి పి సి జ్యోతి పవన్ లో ఆగి ముఖ్య నాయకులతో మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులను విద్యావంతులను ఏకం చేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బండ ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్ ను రామగుండం నాయకులు ఆత్మీయంగా శాలువా బోకే తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బల్ల సత్తయ్య, పిల్లి శివయ్య, మచ్చ శాఖ రాష్ట్ర నాయకులు సోమన్న, జిల్లా నాయకులు పిడుగు కృష్ణ ముదిరాజ్, దబ్బెట శంకర్ ముదిరాజ్, అప్పరాజు ప్రభాకర్ ముదిరాజ్ , గొలుసు జ్యోతి నాగరాజు ముదిరాజ్,మంద రాజేష్. రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ 14ఏళ్లపోరాటం అమరుల ప్రాణత్యాగాల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించింది



**ఇల్లంతకుంట జూన్ 02(జనంసాక్షి )** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి,చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు పల్లె నర్సింహ రెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్ల పాటు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటం,వందల మంది అమరుల ప్రాణ త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువత ఉపాధి, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. గౌరవనీయులు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేదిద్దాం...మన తెలంగాణను రక్షించుకుందాం అనే నినాదంతో నిరంతరం ఉద్యమిస్తామని..మనసా,వాచా, కర్మణా ప్రతిజ్ఞ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కట్ట వెంకట్ రెడ్డి, కేవీఎన్ రెడ్డి, ఉడుతల వెంకన్న, కౌటాం రాములు, బిల్లవేని పర్శరాం, బొల్లం వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి. సాదుల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కూనవోయిన రఘు,కదురు శేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, బీమారి చంద్రయ్య, నాగుల సాయిప్రసాద్, గుంటి మధు, ర్యాగటి రమేష్, కొట్టే వెంకన్న, రాంభూపాల్ రెడ్డి, ఆనంద్,మాంకాల బాబు, దయ్యాల మహేష్, కళ్యాణం నర్సయ్య, ఎండి.సలీం, మామిడి తిరుపతి, ప్రేమ్, పందిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మోర్షన్‌కు ఘన సన్మానం



**వేములవాడ, జూన్ 2 (జనంసాక్షి) :** పదో తరగతి ఫలితాలలో ప్రతిభ చాటి, బాసర ఐఐఐటీ (ఆర్జియుకెటి)లో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మోర్షన్ ను, అతని తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సత్కరించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజారత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూమోర్షన్ పదో తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్ గా నిలవడం గర్వకారణమన్నారు. విద్యార్థి కఠిన శ్రమ, ఉపాధ్యాయ బృందం కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి ప్రధాన కారణమని,భవిష్యత్తులో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్ట రవీందర్, రాజు, సలాం, కోటేశ్వర్, హమీద్, బాలకృష్ణ, చంద్రమౌళి, జ్యోతి, శిరోమణి, శ్రీలత, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# “డబ్బు సంచులు మోసేవాళ్లకే కాంగ్రెస్‌లో పెత్తనం!”

## “నిజం మాట్లాడితే సస్పెండా..?”

### మండల నాయకత్వంపై బద్దం ఎల్లారెడ్డి సంచలన విమర్శలు



**ఇల్లంతకుంట, జూన్ 2 జనంసాక్షి :** ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. తనపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవడంపై కాంగ్రెస్ నాయకుడు బద్దం ఎల్లారెడ్డి మండల నాయకత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో పలువురు నాయకులపై సంచలన ఆరోపణలు చేశారు. “నన్ను సస్పెండ్ చేసే స్థాయి మండల అధ్యక్షుడిది కాదు? పార్టీని నడపడం చేతకాని వారు పదవుల్లో కూర్చొని పైరవీలు, కమిషన్లు చూసుకుంటున్నారు” అంటూ మండిపడ్డారు. షాడో రాజకీయాలతో మండలాన్ని భ్రష్టు పట్టిస్తున్న ముగ్గురు నాయకులకు రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు, ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గాలిపల్లి పాక్స్ చైర్మన్ పదవిని రూ. 30 లక్షలకు అమ్ముకున్నారని, రైతులను మోసం చేసిన వారిని పార్టీలో చేర్చుకుని రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. “350 మంది రైతులను ముంచిన అవినీతిపరులను భుజాన వేసుకునే పార్టీలో నేను ఉండను” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కవ్వంపల్లి సత్యనారాయణ మాట నమ్మి వచ్చి పార్టీ కోసం పని చేశానని, ప్రశ్నించినందుకే సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. “కష్టపడ్డ కార్యకర్తలకు కాదు? డబ్బు సంచులు మోసేవాళ్లకే పెత్తనం ఇస్తున్నారు” అంటూ ఫైర్ అయ్యారు. “జెండా మోసిన పేద కార్యకర్తలు నలిగిపోతున్నారు? నిజం మాట్లాడే గొంతును ఎవరూ ఆపలేరు” అంటూ బద్దం ఎల్లారెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు మండల కాంగ్రెస్ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ అమరుల స్థూపానికి నివాళులు
- రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి..
- తెలంగాణను అభివృద్ధి కేసీఆర్ తోనే..

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక పట్టణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి నాయకులతో కలిసి తెలంగాణ అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ తల్లి, తెలంగాణ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తర్వాత పట్టణంలోని ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని కార్మిక, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా ఉన్నామంటే దానికి కారణం కేసీఆర్ కఠోర దీక్ష, పట్టుదల వల్లనే సాధ్యమైందన్నారు. ప్రజలు స్వేచ్ఛ వాయువులతో ఉన్నారంటే ఆనాటి అమరుల త్యాగాలేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం దేశంలో అన్ని జాతీయ పార్టీలను ఏకం చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యతను వివరించి రాష్ట్ర ఏర్పాటుకు పునాది వేసిన కేసీఆర్ పట్టుదల అన్నారు. చరిత్రను మర్చిపోయిన కాంగ్రెస్ పార్టీ నేతలు కెసిఆర్ పై అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను, ప్రజలను కాంగ్రెస్ సర్కారు సంక్షేమ పథకాల ఆశ చూపి మోసం చేసిందన్నారు. భవిష్యత్తులో రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుజహీద్ పాషా, పోలాడి శ్రీనివాస రావు, బూరుగు వంశీకృష్ణ, బొబ్బిలి సతీష్, కృష్ణ స్వామి, పర్శ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, నడిపెల్లి సాయి, కడమండ్ల శ్రీహరి, కళాధర్ రెడ్డి, సురేందర్, రోడ్డ సంపత్, కరాటే రాములు, కదార్ల శ్రీధర్, సార్ల ఉదయ్, కొండ సురేష్, ఎస్కే మోహిన్, జక్కుల ప్రేమ్ కుమార్, యువరాజ్ నేత, కంకనాల దేవేందర్, దువాసి కార్తీక్, వీసం ప్రదీప్, పోయిల రవి, యుగేందర్, శ్రీకర్, ఎలకపల్లి అంజయ్య, ఎండి అన్ను, బండి రాజు, ఎస్కే షరీఫ్, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**కొత్తపెల్లి (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు"ఏఅనేక మంది అమరవీరుల త్యాగాలు, ప్రజల పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. ఏ"త్యాగాల ఫలితం తెలంగాణ...ప్రజల గర్వకారణం తెలంగాణ..."" అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఎల్లప్పుడూ వెలుగొందాలి."తెలంగాణ ఉద్యమ పోరాటం లో పాలు పంచుకున్నందుకు గర్వపడుతున్నాను.కరీంనగర్ జిల్లా లో అన్ని గ్రామాల కంటే ఎక్కువ రోజులు రిలే నిరాహార దీక్ష చేసిన వాడిగా గర్వపడు తున్నాను. పోరాడేటప్పుడు తిరిగి పోరాడే అవకాశం లేదన్నట్లుగా పోరాడాను, పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ల తప్ప అన్నట్లుగా పోరాడాను"" తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరిస్తూ" అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు మల్యాల రాజా గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కొత్తపల్లి మండల అధ్యక్షులు.



## నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ..
## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**పెద్దపల్లి జిల్లా (జనంసాక్షి)**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా, అరవై ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.స్వపరిపాలనతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు, జిల్లా కలెక్టర్, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ స్థాయికి సింగరేణి ఎదగడమే లక్ష్యం

- తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకొనిరావాలి..
- ప్రతీ ఒక్కరూ విధులను సమర్థంగా నిర్వహిస్తే కంపెనీ అభివృద్ధి చెందుతోంది..
- పోటీ మార్కెట్లో నిలబడడానికి అంకితభావంతో పనిచేయండి..
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సింగరేణి సంస్థ చైర్మన్.. ఎండీ ,డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణలో ముఖ్యమైన కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే తెలంగాణ రాష్ట్రానికి మనం అందించే గౌరవం అని, ఆ దిశగా ప్రతీ ఒక్కరూ తమ తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని సందేశం ఇచ్చారు.సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికే కాక, ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తుందని క్రమంగా అంతర్జాతీయ స్థాయికి విస్తరించడమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనేకమంది యువకులు, నాయకులు త్యాగాలు చేసిన ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని ఇక్కడ యువత ఉద్యోగాలు సాధించగలిగారని ఆయన వివరించారు. సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు ఉందని అయితే ఓపెన్ కాస్ట్ గనులు, భూగర్భ గనులలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని, నాణ్యత మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.సభా కార్యక్రమానికి ముందు ఆయన తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఎల్. శ్రీనివాస్ (ఏజీఎం పర్చేస్), వై. లక్ష్మీనారాయణ (ఎంవీ డ్రైవర్), డి. రుద్రమ్మ (ఔట్ సోర్సింగ్ ఉద్యోగి) లను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పొట్రు,జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడే బడిబాట కార్యక్రమం



**ముస్తాబాద్ జూన్ 02 (జనంసాక్షి)**
బడిబాట కార్యక్రమం కొరకు గ్రామ సభ మండల విద్యాధికారి నిమ్మరాజి రెడ్డి మాట్లాడుతూ జూన్ 3.న బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు ముస్తాబాద్ మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభ నిర్వహించాల్సిందిగా. సర్పంచ్ కార్యదర్శులను కోరారు ఈ విద్యా సంవత్సరం ఎడ్యుకేషన్ కిట్ విద్యార్థులకు ఇస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో మంచి ఫలితాలు వస్తున్నాయి కావున అందరు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామసభ నిర్వహించాలని నిమ్మరాజిరెడ్డి ప్రధానోపాధ్యాయులకు తెలిపారు,.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సకల జనుల సమ్మె, అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని, సామాజిక , ఆర్థిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయక తప్పదని అందుకు ప్రజలు, కార్మికులు సిద్దంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కేంద్ర కార్యదర్శి కె స్వామి లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో అనేకమంది విద్యార్థులు ,పోరాట నాయకులు అమరులైనారని. మలిదశ ఉద్యమం లో సుమారు 1200 మంది విద్యార్థులు త్యాగాలు చేశారని, సకలజనులు రాష్ట్రం కోసం ఉవ్వెత్తున పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు, రాష్ట్ర సాధన కోసం సిపిఐ జాతీయ పార్టీని ఒప్పించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని జాతీయ పార్టీలో తీర్మానం చేసి, ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొని, అనేక ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు పార్టీ ప్రజా సంఘాల ద్వారా పోరాటాలు పెద్ద ఎత్తున చేశామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. రాష్ట్రాన్ని సాధించుకొని 12 సంవత్సరాలు గడిచినా , ప్రజలకు , నిరుద్యోగులకు ఎలాంటి ఉపయోగం లేదని, రాష్ట్ర సాధన వల్ల నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప ప్రజలకు, నిరుద్యోగుల కు ఒరిగిందేమీ లేదని వారు అన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, ఉద్యోగుల సమ్మెలు ఈ పోరాటాన్ని ఉధృతం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించాయన్నారు. కానీ, ఏ ఆకాంక్షలతో అయితే స్వరాష్ట్రం ఏర్పడిందో, ఆ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి అధికార దుర్వినియోగంకు పాల్పడి లక్షల కోట్ల ప్రజల సొమ్మును గత ప్రభుత్వం దోచుకుందని వారు అన్నారు , రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కన్నా అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని వారు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యదర్శి కె .కనకరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్ సిపిఐ జెండా వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ, కార్పొరేటర్ మార్కాపురి సూర్య పార్టీ ప్రజాసంఘాల నాయకులు తాళ్ల పెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, రేణికుంట్ల ప్రీతం, ఆ సాల రమ,దుబాసి రేణుక,సిరిసిల్ల మల్లేష్,గంగారపు చంద్రయ్య, అసాల నవీన్, జెర్రీ పోతుల దేవయ్య,వై లెనిన్, జనగామ జగదీశ్వర్,జగన్,నాగరాజ్, గుంపుల కుమార స్వామి,తదితరులు పాల్గొన్నారు.





## బోయినపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**బోయినపల్లి, జూన్ 02 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సువిన్ యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నాటి తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి బలిదానాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నాడు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల సేవలను ఎన్నటికీ మరవలేమని సువిన్ యాదవ్ పేర్కొన్నారు.అమరవీరుల ఆశయ సాధనకు, తెలంగాణ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు



**బోయిన్పల్లి, జూన్ 02 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, గ్రామీణ ప్రగతి దిశగా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉదారి నరసింహచారి, గుడి రవీందర్ రెడ్డి, బొంగాని అశోక్ గౌడ్, పెంచాల సౌమ్య మహేష్, మెరుపుల గంగాధర్ గౌడ్, ఇల్లందుల బాలయ్య, మోహన్ బాబు, సుంకపాక ప్రభు, పెంచాల మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ ప్రకటన

### ఎంఈఓ జయ నరసింహారావు

**మల్యాల జూన్ 1 (జనంసాక్షి)**

మండలంలోని ఓబులాపూర్,రాంపూర్,నూకపల్లి ముత్యంపేట మరియు మానాల ప్రాథమిక పాఠశాలలో 2026- 2027 సంవత్సరానికి ప్రారంభించే ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహించడానికి ఉపాధ్యాయునిలు మరియు ఆయాలు నోటిఫికేషన్ విడుదల చేశారని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.





## ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన

### ఆకుల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**రామగిరి జనంసాక్షి**

రామగిరి మండలం కలవచర్ల గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన ఆకుల శ్రీనివాస్ ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ ఆకుల శ్రీనివాస్ విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి ఉపాధ్యాయ వృత్తికి మంచి గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడిగా ఆయన నాయకత్వంలో పాఠశాల మరింత అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థులు విద్యా రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదోన్నతి పొందిన ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సహకరిస్తున్న గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలకు ఇంటరాక్టివ్ డిజిటల్ పానల్ బోర్డును అందజేసిన గ్రామస్తులు

**ఆదర్శంగా నిలిచిన లంబాడిపల్లె ఉద్యోగులు,గ్రామస్తులు..**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా విద్యను అందిస్తామన్న ఎంఈఓ జయప్రద**

**చిగురుమామిడి జూన్ 02 (జనంసాక్షి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని లంబాడిపల్లె గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గ్రామంలోని ఉద్యోగులు,దాతల సహాయ సహకారాలతో లక్ష 20వేల రూపాయలతో కొనుగోలు చేసిన ఇంటరాక్టివ్ డిజిటల్ పానల్ బోర్డును మంగళవారం పాఠశాలకు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించి కున్న అనంతరం ఇంటరాక్టివ్ డిజిటల్ పానల్ బోర్డును మండల విద్యాధికారి జయప్రద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యను అందించాలనే సంకల్పంతో ఇంటరాక్టివ్ డిజిటల్ పానల్ బోర్డును గ్రామంలోని ఉద్యోగులు,దాతల సహకారంతో అందజేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు.లంబాడిపల్లె గ్రామాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలని ఎంఈఓ కోరారు.

ఇంటరాక్టివ్ డిజిటల్ పానల్ బోర్డుతో చిన్నారి పిల్లలకు డిజిటల్ పాఠాలతోపాటు బొమ్మలు,వీడియోల రూపంలో చూపిస్తూ విద్యా బోధన చేయవచ్చని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మధ్యాహ్న భోజనం ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని తల్లిదండ్రులు గుర్తించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్,చిగురుమామిడి జడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం డి.ఇర్షద్, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,ఎస్ డి సి కమిటీ చైర్మన్ భార్గవ్ రాముడు,అడ్వైజరీ కమిటీ మెంబర్ బిరెడ్డి ధర్మేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగొండ లింగారెడ్డి,ముద్రకోల మురళి,సిఆర్పీ ఆంజనేయులు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,దాతలు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి మొక్కు తీర్చుకున్న ప్రవీణ్ గీత దంపతులు..

### తులం బంగారం సమర్పించి..

**ఆర్మూర్, జూన్ 2 (జనంసాక్షి):**





పెద్దమ్మ తల్లి భక్తుడైన ఖోడే ప్రవీణ్ గీత దంపతులు మంగళవారం ఆర్మూర్ పట్టణ శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ గీతా దంపతులు పెద్దమ్మ తల్లి అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటుందని, తల్లిని నమ్ముకున్నప్పటి నుండి తమకు అంతా జరుగుతుందని, తల్లి దయతో పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉంటున్నామనే నమ్మకంతో,మాపై తల్లి దయ, కరుణ, కటాక్షాలు ఉండాలని కోరుకుంటూ లాభాపేక్ష లేకుండా కేవలం సంతోషంతో ఐదు గ్రాముల రెండు పుస్తెలు, మరో ఐదు గ్రాముల ముక్కుపుడక, వెండి మట్టెలు అలంకరించి మొక్కు తీర్చుకున్నట్లు దంపతులు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి కానుక సమర్పించిన ప్రవీణ్ గీత దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చేందర్, వైస్ చైర్మన్ వేముల భోజన్న, కల్చరల్ సెక్రటరీ బోండ్ల గోపి, మందుల బాలానంద్, సైదు రమేష్, ముదిరాజ్ కుల సదర్లు బోండ్ల పెద్దలు జంగిటి పెద్ద భోజన్న లు శాలువాతో ఘనంగా సన్మానించారు.

**నూతన మందిర నిర్మాణానికి విరాళాలు ఇవ్వండి**

రెండు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన పెద్దమ్మతల్లి ఆలయానికి దాతలు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆలయ కమిటీ ముదిరాజ్ కుల పెద్దలు కోరుతున్నారు. పెద్దమ్మ తల్లి కృప వల్ల విరాళాలు ఇచ్చిన దాతలకు అంతా మంచే జరుగుతుందని వారు ఆకాంక్షిస్తూ, విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ పెద్దలకు సంప్రదించాలని వారు కోరారు.



## వృద్ధురాలి పై యువకుడు దాడి

**వివరాలు సేకరిస్తున్న సిఐ వెంకటేష్ ఎస్సై శ్రీకాంత్..**

**గంభీరావుపేట జూన్ 02 (జనంసాక్షి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని బీసీ కాలనీడబుల్ బెడ్ రూమ్ కాలనీలో వృద్ధురాలపై ఓ యువకుడు దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాలకు వెలితే బిసి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బల్క్ నెంబర్ 8 లో రూమ్ నంబర్ 12 గల సాహెబ్ గారి పుష్పలత ( 60) భర్త నాంపల్లి గౌడ్ వృద్ధురాలుపై మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఓ యువకుడు దాడి చెయ్యగా ఆ వృద్ధురాలికి తల కు తీవ్ర గాయాలతో ప్రాణఆపాయ స్థితిలో కింద పడిపోయి ఉండగా వృద్ధురాలు కొడుకు వచ్చి చూడగా తల్లి రక్తపు మడుగులో కిందపడి ఉండడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించగా పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలిని సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడ్ని అదుపులోకి తీసుకొని సీఐ వెంకటేష్ ఎస్సై శ్రీకాంత్. పోలీసు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

### విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేసిన తహసిల్దార్ బసీరుద్దీన్



**సుల్తానాబాద్,జూన్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, విద్యార్థినులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు.

## కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**సుల్తానాబాద్,జూన్ 02 (జనంసాక్షి) :** ఐ ఎన్ టి యు సి కార్మికులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సూచించారు. మంగళవారం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నూతనంగా నియామకం అయిన నీరటి శంకర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా, ఎంపీ గడ్డం వంశీకృష్ణ శంకరును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశి కృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ని కార్మికుల పక్షాన ఐ ఎన్ టి యు సి నిరంతర పోరాటాలు చేయాలని కోరారు.నూతనంగా రాష్ట్ర ఐ ఎన్ టి యు సి రాష్ట్ర,ఆర్గనైజింగ్ కార్యదర్శి శంకర్ గడ్డం వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబరాన్నంటిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలు

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు



**సుల్తానాబాద్,జూన్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు మండలంలో అంబరాఎన్ని అంటే విధంగా నిర్వహించారు. ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ పొన్నమనేని రంజిత్ రంజిత్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా మున్సిపల్ కార్యాలయం ముందుగల జెండాను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆవిష్కరించ గా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిప్పరాజు రమేష్ జెండాను ఎగురవేశారు వ్యవసాయ మార్కెట్ లో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శనం రావు, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిఫ్ కోర్టులో ఇంచార్జ్ సీనియర్ సివిల్,జడ్జి భవాని, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమాదేవి,గర్రెపల్లి పి హెచ్ సి లో డాక్టర్ ఉదయ్,ఎంఈఓ కార్యాలయంలో ఆరెపల్లి రాజయ్య,మండలంలోని చిన్న కల్వల, సుద్దాల, కనుకల, గర్రెపల్లి లలో సింగిల్ విండో చైర్మన్ లు దేవరనేని మోహన్ రావు,గడ్డం మహిపాల్ రెడ్డి, కోట వీణ రాజ మల్లారెడ్డి, జూపల్లి సందీప్ రావు లు ఆవిష్కరించారు.ఐకెపి కార్యాలయంలో ఏపిఎం కనకయ్య, గర్రెపల్లి లో గ్రామ సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్, రేగడి మద్దికుంట లో బోయిని లావణ్య శ్రీనివాసు లు జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచులు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ సంఘాల యూనియన్ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.తెలంగాణ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి జాతీయ జెండా ఆవిష్కరించగా మండలంలోని పలు గ్రామాలలో పార్టీ శ్రేణులు జాతీయ జెండా లను ఆవిష్కరించారు. పలు కార్యక్రమాలలో ఎస్సైలు చంద్రకుమార్ అశోక్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎక్సైజ్ ఎస్ ఐ చిరంజీవి, డిప్యూటీ తాసిల్దార్ శంకర్, సబ్ రిజిస్టర్ బాకం ఓం ప్రకాష్ యాదవ్,ఆర్ ఐలు సమ్మయ్య, మహేష్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, తోర్రికొండ ప్రభాకర్,ఈర్ల స్వరూప శేఖర్, కందునూరి సమత కుమార్, గ రిగే శోభారాణి శ్రీనివాస్, భాగం సాయికిరణ్, వర ప్రదీప్, చింతల రాజు, కల్వల శంకరమ్మ ఓదెలు, అమీర్ శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్ తోపాటు బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు రవీందర్,సహకార సంఘాల సీఈఓ లు బూరుగు సంతోష్,వల్ల కొండ రమేష్,సతీష్,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.



## 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**సుల్తానాబాద్,జూన్ 02(జనంసాక్షి) :** మండలంలోని నారాయణరావుపల్లి బేడబుడగ జంగం కాలనీలో పస్తం సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ నామని రాజిరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుర్రం రమేష్ గౌడ్, కన్నం హరికిరణ్,తూర్పాటి శ్రావణి,గ్రామ పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2 నుండి 6 వరకు కన్యకా పరమేశ్వరి

## ఆలయంలో టిటిడి ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**సుల్తానాబాద్,జూన్ 02(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలోని,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, పెద్దపల్లి జిల్లా ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల లో జరుగుతున్న కొన్ని కార్యక్రమాలను కొన్నింటిని అయినా మారుమూల గ్రామాలలోని ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న సదుద్దేశంతో ధర్మ ప్రచార పరిషత్ ను ఏర్పాటు చేసి, రెండు రాష్ట్రాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మంగళవారం,నుండి శనివారం వరకు కార్యక్రమం కొనసాగుతుందని,అల్లంకి వైకుంఠం చే ప్రవచన కార్యక్రమం భజన కార్యక్రమం కొనసాగుతోందన్నారు. మహిళలచే లక్ష్మీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.పూజా కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న అక్షింతలు కంకణాలతో పాటు పూజా సామాగ్రి మొత్తం దేవస్థానం తరుపున అందించడం జరుగుతుందనీ, ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఎలిగేడు,జూన్ 02(జనంసాక్షి) :** మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితంగానే 2014 జూన్ 02 న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరలను గుర్తు చేసుకుని ఆమర వీరులకు ఘన నివాళులు అన్నారు.కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఉద్యమ వందనాలు అంటూ తెలియజేశారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ ప్రవీణ్ ,ఉపసర్పంచ్ నరేష్ ,వార్డు సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు,అన్ని పార్టీలకు చెందిన నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోనరావుపేట(జనంసాక్షి):** రాష్ట్రంలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులను కేకే కమిటీ గుర్తించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మండల ఉద్యమకారుల అధ్యక్షుడు నేరెళ్ల లింగయ్య మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో జైలుకు వెళ్లి వచ్చిన వారిని గుర్తించి తగిన న్యాయం చేయాలని అన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని తోటి ఉద్యమకారులతో ఘనంగా మండల కేంద్రంలో నిర్వహించారు కార్యక్రమంలో కాసర్ల నారాయణ ప్రమోద్ గొట్టే నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట, కోనరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు మరియు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకంతో పాటు తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర సాధనలో వారి పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అస్తమించిన అభ్యుదయవాది బోయిని చంద్రమౌళి..

### మరణించిన కళ్ళు దానం చేసి.. మరో ఇద్దరికి చూపు..



**చిగురుమామిడి జూన్02(జనంసాక్షి):** పేదల అభ్యున్నతి కోసం నిరంతరం తపించి,సామాజిక చైతన్యం కోసం ఆరాట పడిన చంద్రమౌళి మృతి సమాజానికి తీరని లోటు అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని చంద్రమౌళి మంగళవారం హనుమకొండలో గుండెపోటుతో మృతి చెందాడు. భౌతికకాయాన్ని స్వగ్రామం నవాబుపేటకు తీసుకురాగా రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ ప్రజా సంఘాల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.చంద్రమౌళి ఆలోచన విధానాన్ని,ఆశయాలను పలువురు వివరించారు.గ్రామాలలో నెలకొని ఉన్న అంటరానితనం పట్ల చిన్ననాటి నుండి ప్రజలను చైతన్య పరచాడని గుర్తు చేశారు.విద్యవల్లనే సామాజంలో అసమానతలు తొలగిపోతాయని,అందరూ చదువుకోవాలని అవగాహన కల్పించాలడని తెలిపారు.ఆయన ఆశయాలను అందరం కొనసాగించాలని అన్నారు.భౌతికశాన్ని సందర్శించిన వారిలో భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారన్న,రాజేంద్రప్రసాద్,ముక్కెర సంపత్, మట్టిల వెంకన్న, విలాసాగరం గోవర్ధన్, బోయిని ఆది మల్లయ్య,బోయిని బాబు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అభ్యుదయవాదులు, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

**అతను కళ్ళు సజీవం:**

తాను మరణించినా తన కళ్ళు మరో ఇద్దరికి చూపుని ఇవ్వాలనే గొప్ప లక్ష్యంతో చంద్రమౌళి మరణానంతరం నేత్రదానం చెయ్యడానికి గతంలో అంగీకరించాడ రాన్నారు. అందువల్ల ఎంజీఎం ఆస్పత్రిలో నేత్రాలను తీసుకున్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల

## పెంపుకు లెక్చరల్ల స్పెషల్ డ్రైవ్




**మల్యాల జూన్ 1 (జనం సాక్షి)** ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరంలో ప్రవేశాల పెంపునకు జూనియర్ లెక్చరర్లు గ్రూపులుగా విడిపోయి వివిధ గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు.నూతనంగా అడ్మిషన్ అయినవారికి ఉచిత వెల్కమ్ కీట్స్ పంపిణీ అంది స్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ కళాశా లకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని వసతులు కల్పిస్తున్నామని విద్యార్థుల తండ్రులకు వివరిస్తున్నారు. కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ రచన,ఫిజిక్స్ లెక్చరర్ పూర్ణిమ,లెక్చరర్లు తదితరులు ఉన్నారు.